క్లుప్తంగా

'హిందీ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి'

కామారెడ్డి అర్బన్: హిందీ భాషను ప్రతిఒక్క భారతీయుడు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో విశ్వ హిందీ దివస్ నిర్వహించారు. హిందీ శాఖాధిపతి జి.శ్రీనివాస్‌రావు మాట్లాడారు.. హిందీ ప్రపంచభాష అనడంలో సందేహం లేదన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కే.కిష్టయ్య, సమన్వయకర్త విశ్వప్రసాద్, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనుల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంతో పాటు మాగి, గోర్గల్ గ్రామ శివారుల్లోని వన నర్సరీ, కంపోస్ట్ షెడ్లు, వైకుంఠధామాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి శ్రీపతి పరిశీలించారు. పలు సూచనలు, సలహాలిచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో గంగాధర్, ఈజీఎస్ ఏపీవో శివకుమార్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, ప్రభాకర్, బాల్‌సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ రాజ్ తదితరులున్నారు.

రుణమాఫీ చేయాలని పాదయాత్ర

తాడ్వాయి(ఎల్లారెడ్డి): రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం పాదయాత్ర చేశారు. తాడ్వాయి మండల కేంద్రం నుంచి కామారెడ్డి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సింగిల్ విండో చైర్మన్ కపిల్‌రెడ్డి మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్ రావు, ప్రతాప్‌రెడ్డి, వివిధగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నెల్లూరి గంగారాం, అధికార ప్రతినిధిగా గరిగె సంగయ్య, ప్రధాన కార్యదర్శిగా మాసాని సాయిలు, ఉపాధ్యక్షుడిగా మెట్టు కిషన్, సహాయ కార్యదర్శిగా గన్నారం ఆశయ్య, కోశాధికారిగా రాపర్తి చిన్న సంగయ్య, సలహాదారులు ఉసేన్, రాజయ్య, లెగ్గల రాజు, ద్యామని భూపతి, పోచయ్య, రాపర్తి సాయిలు, అలాగే మాదిగ యువసేన మండల అధ్యక్షుడిగా గన్నారం అల్లూరి, తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా పర్యవేక్షకుడు మంథని సాబ్బెల్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టాలని డిమాండు చేశారు. జిల్లా నాయకులు కంతి పద్మారావు, సట్టిగారి లక్ష్మి, భూపతి తదితరులు పాల్గొన్నారు.

'ఈ-పాస్' లో నమోదు చేయాలి

మాచారెడ్డి: ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలు ఈ-పాస్ మిషన్‌లో నమోదు చేయాలని కామారెడ్డి ఏడీఏ అపర్ణ సూచించారు.శుక్రవారం మాచారెడ్డి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న ఎరువుల వివరాలు ఈ-పాస్ మిషన్‌లో ఒకేలా ఉండేట్లు చూసుకోవాలని అన్నారు. రైతులకు యూరియా ఇచ్చేటపుడు రైతుల ఆధార్ కార్డ్ నంబర్ ఈ పాస్ మిషన్‌లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

భద్రత పరికరాల పంపిణీ



కామారెడ్డి అర్బన్: ఎన్పీడీసీఎల్ చైర్మన్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి సిబ్బందికి శుక్రవారం భద్రత పరికరాలు అందజేసినట్టు విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. పరికరాలను తప్పనిసరిగా వినియోగించి మెరుగైన సేవలు అందించాలని ఎస్ఈ సూచించారు. ఓ అండ్ ఎం డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో ఆర్‌కే డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లను తొలగించారు. కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, డీన్ నవీన్ కుమార్, కో-ఆర్డినేటర్ దత్తాద్రి, ప్రిన్సిపల్స్ సైదయ్య, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, లింగం, నర్సారెడ్డి, మురళి, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేవైఎం బలోపేతానికి కృషి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అన్ని గ్రామాల్లో బీజేవైఎంను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేవైఎం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేవైఎం పాత్ర కీలకం కావాలన్నారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు దొడ్లె క్రిష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భజన కీర్తనలు ఆలపించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



అడ్లూర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో సామూహిక పూజలు చేస్తున్న భక్తులు



రామారెడ్డిలో అభిషేకం చేస్తున్న భక్తులు



తిమ్మాపూర్ వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



జిల్లా కేంద్రంలో గోపాలస్వామి ఆలయం వద్ద..



సంఘమేశ్వర్ గ్రామ వేంకటేశ్వర ఆలయంలో..



లింగంపేటలో గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు



తాడ్వాయిలోని వేంకటేశ్వరాలయంలో..



సదాశివనగర్ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో..



దేవునిపల్లి శ్రీరమా సత్యనారాయణ ఆలయంలో..



ఇస్కాన్‌లో భజనలు చేస్తున్న భక్తులు



బోర్లంలోని పురాతన ఆలయంలో..



లింగాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడారు. రాబోయో ఎన్నికల్లో అందరూ ఐక్యంగా ఉండి సత్తా చాటాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించాలన్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వజ్జపల్లిలో ఇంటింటి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు విండో చైర్మన్ గంగాధర్ తెలిపారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ నర్సయ్య, గ్రామ అధ్యక్షుడు గాదె చిన్నన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగంపేటలో సమావేశమైన కాంగ్రెస్ శ్రేణులు

అవకతవకలపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

దోమకొండ: ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీఆర్‌డీవో వామన్‌రావ్ మాట్లాడారు. మండలంలో 2023–24 సంవత్సరానికి సంబంధించి రూ.1,73,45,245 విలువైన పనులు జరిగినట్లు తెలిపారు. 9 గ్రామాల్లో జరిగిన పనుల్లో రోజువారిగా 1,67,56,939 మంది కూలీలు పాల్గొన్నట్లు వివరించారు. రూ.5,88,306 మెటీరియల్ వాడారన్నారు. పలు గ్రామాల్లో కూలీలకు ఒకరికి బదులు మరొకరు పనులు చేసినట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికలో తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. అవకతకలకు సంబంధించి గ్రామాల వారిగా వివరాలు తయారు చేసి రికవరీకి ఆదేశాలు ఇస్తామని తెలిపారు. అంబుడ్స్‌మన్ శ్రీనివాస్, ఎస్టీఎం వేణు, సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్‌పీ మహేష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రజని, టెక్నికల్ అసిస్టెంట్లు రాజేశ్వర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రామారెడ్డి: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, సర్వే జరుగుతోందని వడ్లూరు ఎల్లారెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్, కాంగ్రెస్ నేత అమ్ముల పశుపతి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్తులో అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవుఫ్, నామాల రవి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తాబాది ప్రీమియర్ లీగ్ ప్రారంభం

బాన్సువాడ రూరల్: కొత్తాబాది గ్రామంలో శుక్రవారం సంక్రాంతి సెలవుల నేపథ్యంలో కొత్తాబాది ప్రీమియర్ లీగ్(కేపీఎల్) సీజన్-4ను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. నాయకులు ఎర్వల కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పిట్ల శ్రీధర్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



భిక్కనూరు : జంగంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష ప్రాముఖ్యతను తెలిపే ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో సార్గు నవీన్ బహుమతులను అందజేశారు. హిందీ ఉపాధ్యాయులు గఫ్పూర్ శిక్షక్ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులున్నారు.

మాచారెడ్డి: ప్రపంచ హిందీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లచ్చాపేట ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు రామ్ సింగ్‌ను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం రాజేశ్వర్ రెడ్డి, టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యాయులు లింగారెడ్డి, అఖిల్ హుస్సేన్, శ్రీనివాస్, రాజేశ్వరి, రమేష్ ఉన్నారు.

రోడ్డు భద్రతపై ఆటోడ్రైవర్లకు అవగాహన

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని రవాణా శాఖాధికారులు సూచించారు. అనంతరం ఆటోలకు రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను అతికించారు. డీటీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంవీఐలు, ఏఎంవీఐలు సిబ్బంది పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మర్కల్ గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్‌కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై రంజిత్, ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.



పోస్టర్లను అతికిస్తున్న రవాణా శాఖాధికారులు

సంక్షిప్తం

ఉచిత కంటి వైద్యశిబిరం

పిట్లం(జుక్కల్): స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రభుత్వాస్పత్రి నేత్ర వైద్య సహాయాధికారి హరికిషన్ రావు తెలిపారు. అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మోతిబిందు నిర్ధారణ, కంటి పరీక్షలను చేస్తున్నామన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం బాన్సువాడకు పంపిస్తామన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

బిచ్కుందలో నేడు రక్తదాన శిబిరం

బిచ్కుంద(జుక్కల్): స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జగద్గురు నరేంద్ర మహారాజ్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఆసక్తి కలవారు రక్తం దానం చేయచ్చన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు

లింగంపేట(ఎల్లారెడ్డి): పోతాయిపల్లి, లింగంపేట గ్రామాల్లో శుక్రవారం డ్రాపౌట్ విద్యార్థుల సర్వే నిర్వహించినట్లు ఎంఈవో షౌకత్‌అలీ తెలిపారు. ముగ్గురు విద్యార్థులను బడిబయట ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సంక్రాంతి సెలవుల అనంతరం పిల్లలను బడిలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. సీఆర్పీలు గంగాధర్, సంగాగౌడ్ పాల్గొన్నారు.

1,100 పంచముఖి రుద్రాక్షల పంపిణీ

కామారెడ్డి అర్బన్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా లింగాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్కినగర్‌కు చెందిన కొడిప్యాక సాయిరామ్ 1,100 పంచముఖి రుద్రాక్షలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమిరెడ్డి పెద్ద నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

రాజంపేట: ఆర్గొండ గ్రామంలోని ఐకేపీ సంఘ సభ్యులకు కామారెడ్డి సీఎఫ్‌ఎల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలు, బ్యాంకింగ్ సేవలతో పాటు సైబర్ మోసాలపై సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రతినిధులు డి.రాజు, జె. ఆనంద్‌రెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బస్వన్నపల్లి రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక

రాజంపేట: బస్వన్నపల్లిలో శుక్రవారం గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శిగా మర్రి సాయి రెడ్డి, కోశాధికారిగా గడ్డం సంతోష్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణాల మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

భిక్కనూరు: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని కంచర్ల గ్రామ రెడ్డి సంఘం ప్రతినిధులు, అంతంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎస్సై ఆంజనేయులు కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. గ్రామస్తులు అందరూ ఐక్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, కోశాధికారి కాంతం రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆదివాసి రాజకీయ శిక్షణలో జిల్లా నాయకులు

కామారెడ్డి టౌన్: నాగార్జునసాగర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసి స్వీయ సాధికారత, రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో జిల్లా నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ రాణాప్రతాప్, ఉపాధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్, కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునావత్ గణేష్ నాయక్, జిల్లా సీనియర్ నాయకుడు సదర్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు మదన్ లాల్, జిల్లా కో-ఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, మైత్రి శంకర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

భిక్కనూరు: తిప్పాపూర్‌లో రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తెలిపారు. శుక్రవారం తిప్పాపూర్ నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు కొండా సిద్ధరాములు, నేతలు కుంట లింగారెడ్డి, భూమయ్య అంజమ్మ, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

సంక్రాంతి సంబురాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాలు, పలు పాఠశాలల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. శనివారం నుంచి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కావడంతో శుక్రవారమే పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. – సాక్షి నెట్‌వర్క్



దోమకొండ: పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



అక్కాపూర్ ఉన్నత పాఠశాలలో



మహమ్మద్ నగర్ ఉన్నత పాఠశాలలో..



నస్రుల్లాబాద్‌లో..



రాజంపేట శారద శిశుమందిర్ పాఠశాలలో..



భిక్కనూరు: సిద్ధార్థ పాఠశాలలో..



బీబీపేటలో సంస్కార్ పాఠశాలలో ..



లచ్చాపేట ఉన్నత పాఠశాలలో..



నాగిరెడ్డిపేట మోడల్‌స్కూల్‌లో ..



వడ్లం జెడ్పీహెచ్‌ఎస్‌లో సంక్రాంతి వేడుకలు



గండిమాసానిపేట పాఠశాలలో..



ఎల్లారెడ్డి బ్రిలియంట్ పాఠశాలలో



లింగంపేటలో..

ఆర్ట్స్ కళాశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు

కామారెడ్డి అర్బన్: సంక్రాంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బోధన, బోధనేతర మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎ.శ్రీలత (ప్రథమ), శ్రీవల్లి(ద్వితీయ), బి.శ్రీలత(తృతీయ) రాణి (ప్రత్యేక) బహుమతులు పొందారు. విజేతలకు ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్యలు బహుమతులు అందజేశారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మాచాపూర్, మత్తమాల సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ వెంకటస్వామి శుక్రవారం తెలిపారు. నేషనల్ హైవే పనులలో భాగంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

రాజంపేట: తలమడ్లలో నేడు కర్నాల శ్రీనాథ్ స్మారకార్థం ఓపెన్ టు వాలీబాల్ టోర్నమెంట్ (డే – నైట్) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఆసక్తి కల వారు 9705222767, 9640784572 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని పేర్కొన్నారు. విన్నర్‌కు రూ.15 వేలు, రన్నర్‌కు రూ.10 వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు.